www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 25 | సెప్టెంబర్ | 2025
పేజీలు : 7

## గర్భిణీకి తప్పని డోలీ మోత..!



-రోడ్డు సౌకర్యం లేక తప్పని డోలీ మోత కష్టాలు
-డోలీకట్టి ఆసుపత్రికి తీసుకెళ్లిన గ్రామస్తులు

2 లో

# నిర్మాణాలు సరే.. అనుమతులున్నాయా..?





-యథేచ్ఛగా బహుళ అంతస్తుల నిర్మాణాలు
-ఆంధ్రా నుండి ఇసుక అక్రమ రవాణా
-రైస్ మిల్లులు, రోడ్లపై అడ్డగోలుగా ఇసుక డంపింగ్

**ప్రజాపక్షం/సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణ, మండలంలోని ఆయా గ్రామా ల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు శరవేగంగా పూర్తవుతున్నా యని, నిర్మాణాలు సరే కానీ, వాటికి అనుమాతులు పూర్తి స్థాయిలో ఉన్నా యా, లేవా అని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. సత్తుపల్లి పట్టణంలో జరుగుతున్న బహుళ అంతస్థుల నిర్మాణాల వివాదం ఇప్పుడు కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదని, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయంటున్నారు. పట్టణం లోని సిద్దారం రోడ్డు, జూపల్లి ఐ హాస్పిటల్ రోడ్, లలిత కుమారి హాస్పిటల్ రోడ్,కాకర్లపల్లి రోడ్డు, ఐఓబి బ్యాంకు రోడ్డు, ఊరు చివరన గల ఫ్లైఓవర్‌కు ఆనుకుని

మిగతా 2లో..

## ఆగని అభివృద్ధి, సంక్షేమం


- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఎంవీ.పాలెంలో శీతల గోదాం, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఆరెంపులలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గృహప్రవేశాలు




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ప్రజల ఆశీర్వదంతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ఓ పక్క అభివృద్ధి, మరో పక్క సంక్షేమం జోడెద్దుల గుర్రంలా పరిగెడుతున్నాయని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మంరూరల్ మండలంలో ముమ్మరంగా పృటించారు. తొలుత ఎంవీ,పాలెంలో రూ.15 కోట్ల అంచనాతో నూతనంగా నిర్మించనున్న శీతల గోదాముకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆరెంపుల గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశాలు చేపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో మంత్రి మాట్లాడారు...రైతు రాజు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కార్యచరణ అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత

మిగతా 2లో..

## కాలుష్య కోరల్లో కాలనీలు..!





- పేదల ప్రాణాలకు రక్షణ కరువు
- ఇప్పటికే పలు ఆరోగ్య సమస్యలు
- మూసుకుపోనున్న కాలిదారి
- పట్టించుకునే నాథుడేడి..?

**ప్రజాపక్షం/భద్రాచలం :** పట్టణంలోని పలు కాలనీలు ఇప్పటికే కాలుష్య కోరల్లో మగ్గుతుండగా తాజాగా ఆ పరిస్థితి శృతి మించి ప్రజల ప్రాణాల మీదికి తెస్తోందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. భద్రాచలం పట్టణంలోని భూపతిరావు కాలనీ, అశోక్‌నగర్, కొత్త కాలనీలు ఇండస్ట్రియల్ ఏరియాను ఆనుకుని ఉన్నాయి. ఇక్కడ ఇండస్ట్రియల్ పార్కు సుమారు 1984వ సం.లో కేటాయించారు. ఆరోజుల్లోనే రైస్ మిల్లులు, ఇటు ప్యాక్టరీలు, వేరుచెనగకాయ ఆయిల్ మిల్లులతో పాటు మెకానిక్ షెడ్లు, పలు పరికరాల కంపెనీలు వెలిశాయి. అప్పటి పట్టణ జనాభా కేవలం సుమారు 10 వేల నుండి 12 వేల లోపే, ఇప్పుడు పైన చెప్పిన మూడు కాలనీల్లో నివసించే జనాభానే సుమారు 5 వేల మంది వరకు ఉంటారు. వీరిలో అగ్రభాగం పేదలే ఉన్నారు. దాదాపు 60 సం. నుండి అదే కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు అక్కడి రైస్ మిల్లులు, ఇతర మిల్లులు, ఇటుక బట్టీల మూలంగా కాలుష్య సమస్యను ఎదుర్కుంటున్నారు. రైస్ మిల్లుల నుండి వెలువడే పొట్టుతో ఏటా నెలలు తరబడి అక్కడున్న ఇళ్లు, ఇళ్లలోని నీటి తొట్లు పొట్టుమయంగా మారుతున్నాయి. అంతే కాకుండా ప్రజలు శ్వాస కోశ వ్యాధుల భారిన పడటంతో ప్రాణాల మీదికి వస్తోంది.

### తాజాగా మరో ఫ్యాక్టరీ...


ఇదిలా ఉండగా కాలనీని ఆనుకుని తాజాగా మరో కంపెనీ స్థాపనకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ద్వారా అనుమతులు దక్కించుకున్న వారు

మిగతా 2లో..

## పండుగల పేరుతో వస్త్ర వ్యాపారుల దోపిడీ



ధర ఎక్కువ.. నాణ్యత తక్కువ



-వినియోగదారులను ఆకర్షించేందుకు ఆఫర్లు
-అధికార యంత్రాంగం ప్రేక్షకపాత్ర

**ప్రజాపక్షం/ ఖమ్మం టౌన్ :** దసరా వచ్చిందంటే వస్త్ర వ్యాపారులకు పండుగే. దసరా, దీపావళి, బతుకమ్మ పండుగలను పురస్కరించుకుని ఆఫర్ల పేరుతో వినియోగదారులను ఆకర్షిస్తున్నారు. వివిధ రకాల వస్త్రాలకు సంబంధించి ధర ఎక్కువ ఉండి నాణ్యత తక్కువగా ఉంటుందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ముఖ్యంగా రేడీమెడ్ దుస్తుల విక్రయాల్లో దోపిడీ ఎక్కువగా జరుగుతుందన్న ఆరోపణలు వినవస్తున్నాయి. నగరంలోని వస్త్ర వ్యాపారులు, రేడీమెడ్ వ్యాపారుల మోసాలకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది. వస్త్ర రేడీమెడ్ వ్యాపారంలో మోసాలపై తనిఖీలు ఉండవు, చర్యలు అసలే ఉండవు. సదరు నియంత్రణ శాఖాధికారి అందిన కాడికి నజరానాలు తీసుకుంటూ గప్‌చిప్‌గా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నా యి. అధికారుల అండదండలతో సదరు వ్యాపారులు ఏడాదంతా లాభాన్ని ఒక పండుగ సీజన్‌లోనే సంపాదించేందుకు ఎంచక్కా కాచుకుని ఉంటారు.

### ప్రజల అవసరమే ఆసరాగా దగా...

దసరా, బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు తెలంగాణ లో ఎంత నిరుపేద

మిగతా 2లో..

# నిర్మాణాలు సరే.. అనుమతులున్నాయా..?

(మొదటిపేజీ తరువాయి)

ఇలా ఇబ్బడి ముబ్బడిగా జరిగిన నిర్మాణాలకు అన్ని అనుమతులు ఉన్నాయా అనేది ప్రజల్ని తొలుస్తున్న ప్రశ్న. పట్టణంలో సరైన అనుమతులు లేకుండా నిర్మాణం జరిగిన, జరుగుతున్న బహుళ అంతస్తులపై టౌన్ ప్లానింగ్ అధికారి కాని,అగ్నిమాపక శాఖ వారు కాని చర్యలు తీసుకున్న పాపాన పోలేదని,చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు విఫలమవుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండదండలు లేకపోతే ఇంత పెద్ద నిర్మాణాలు సాధ్యం కావని స్థానికులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.వారానికి ఓ సారిఅధికారులు అందుబాటులోలేకపోవడంతో అక్రమాలకు ఊత మందిచినట్లుందని, పట్టణంలో అడ్డగోలుగా నిర్మాణాలు జరుగుతున్నా, వాటిపై ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన ప్రజలకు టౌన్ ప్లానింగ్ అధికారి అందుబాటులో ఉండటం లేదని, కమిషనర్ ను వివరణ అడిగితే మా సిబ్బందిని పంపి పర్యవేక్షిస్తామంటు న్నారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వ వైఖరి అక్రమ నిర్మాణదారులకు మరింత ప్రోత్సాహం ఇవ్వటమే కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిపేందుకు అవకాశం కల్పిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### రైస్ మిల్లులో ప్రధాన రహదారులపైనే డంపింగ్...

పట్టణ, మండల పరిధిలో జరుగుతున్న నిర్మాణాలకు కావలసిన ఇసుకను ఆంధ్ర నుండి ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా దిగుమతి చేసుకుంటున్న యజమానులు. ఇసుకను రైస్ మిల్లులోని ఖాళీ ప్రదేశాలు, నడిరోడ్లపై డంపు చేస్తున్నారని, ఇలా చేస్తున్నడంతో డ్రైనేజీలు మూసుకుపోవడం, వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలగడం, గ్రామాల్లో వివాదాలు చెలరేగటం తదితరాలు జరుగుతున్నాయని, రైస్ మిల్లల్లో లారీలకు లారీలు అక్రమ ఇసుకను డంపు చేసి వారి నిర్మాణాలు పూర్తయిన అనంతరం ట్రాక్టర్ ట్రక్కు ఇసుకను రూ.4 వేల నుండి 5వేలకు అమ్ముతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### నిర్మాణాలలో నిబంధనల ఉల్లంఘన...


పట్టణంలో కట్టే సాధారణ భవనాలకు మున్సిపల్ అనుమతులు సరిపోతాయని. కానీ మూడు అంతస్తుల కంటే ఎక్కువ ఉన్న బహుళ అంతస్తుల (కోహ్లాంతస్తులు) భవనాలకు అదనపు అనుమతులు అవసరం ఉంటుందని, నివాస సముదాయాలకు ఒకలా, వ్యాపార సముదాయాలకు మరోలా అనుమతులు ఉంటాయని, అగ్నిమాపక శాఖ, పట్టణ ప్రణాళిక అభివృద్ధి సంస్థల నుండి ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని, అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా ఒక అంతస్తుకు బదులు రెండు అంతస్తులు కట్టినా లేదా అదనపు అంతస్తులు పెంచినా పూర్తిగా చట్టవిరుద్ధమని సామాజికవేత్తలు తెలుపుతున్నారు. అయితే మున్సిపల్ అధికారులే ఈ అదనపు అంతస్తులకు అనుమతులు ఇచ్చి, నిర్మాణాలు జరిగేలా సహకరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### పల్లెలకు పాకిన అక్రమాల దందా...

అక్రమ నిర్మాణాల సమస్య కేవలం పట్టణానికే పరిమితం కాలేదని. పల్లెల్లో కూడా ఇప్పుడు బహుళ అంతస్తుల భవనాలు పుట్టుకొస్తున్నాయని, గ్రామాల్లో కనీస నిబంధనలు, అనుమతులు లేకుండానే ఈ నిర్మాణాలు జరుగుతున్నా, పంచాయతీ, రెవిన్యూ అధికారులు ఈ అక్రమాలను అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. వారి నిర్లక్ష్యం వల్ల పల్లెల్లో సైతం భద్రతా ప్రమాణాలు పాటించని నిర్మాణాలు పెరిగిపోతున్నాయని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. పల్లెలు, పట్టణాల్లో జరుగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలలో అనుకోని ప్రమాదాలు సంభవిస్తే భారీగా ఆస్తి ప్రాణ నష్టాలు సంభవిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భద్రత నిపుణుల ప్రకారం, సరైన అనుమతులు, భద్రతా ప్రమాణాలు లేకుండా నిర్మించిన భవనాలు భవిష్యత్తులో పెను ప్రమాదాలకు దారితీస్తాయని, దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే సామెతను గుర్తుంచుకుని ఆయా శాఖల అధికారులు ఈ అక్రమాలపై తక్షణమే దృష్టి సారించి, చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, కఠినమైన చర్యలు తీసుకుని అక్రమార్కులకు గుణపాఠం చెప్పాలని కోరుకుంటున్నారు. లేదంటే, అక్రమ నిర్మాణాల దందా మరిన్ని అనర్థాలకు దారితీయడం ఖాయమనిసామాజికవేత్తలు,ప్రజాసంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు.

# పండుగల పేరుతో వస్త్ర వ్యాపారుల దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)



కుటుంబమైనా వస్త్రాలు కొనుగోలు చేయడం దశాబ్దాలుగా వస్తున్న ఆనవాయితీ. ప్రస్తుతం బతుకమ్మ పండుగకు బట్టలు కొనా లంటే చుక్కలు కనిపిస్తున్నాయి. నగరంలోని వస్త్ర వ్యాపారులు సెకండ్, థర్డ్ క్వాలిటీ వస్త్రాలతో వ్యాపారాలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

### బ్రాండ్ పేరుతో బడా మోసం...

వివిధ కంపెనీల పేరుతో బ్రాండెడ్ ముసుగులో ఇక్కడ వస్త్ర వ్యాపారం దర్జాగా దోపిడీ జరుగుతుంది. మహిళల చీరల విషయానికి వస్తే పలు రకాల బ్రాండ్లు కలిగిన చీరల అమ్మకాల్లో దారుణమైన మోసం కనిపిస్తుంది. ఒకే బ్రాండ్ కలిగిన చీరలను ఒక్కో షాపులో ఒక్కో ధర నిర్ధారించి విక్రయిస్తుంటారు.

### ధర ఎక్కువ, నాణ్యత తక్కువ...

తక్కువ నాణ్యత గల రేడీమెడ్ డ్రెస్సులు, డ్రెస్ మెటీరియల్స్‌ను అధిక ధరలకు వినియోగదారులకు అంటగడుతున్నారు. చీరలకు, రేడీమెడ్ వస్త్రాలకు, పిల్లల రేడీమెడ్ వస్త్రాల విక్రయాలపై వ్యాపారులు నిర్దేశించే ధర. ఇక్కడ వ్యాపారం ఏ స్థాయిలో మోసం జరుగుతుందంటే ఒక బ్రాండ్‌కు సంబంధించి ఒక్కో షాపులో ఒక్కో చీర ధర ఒక్కో ధరకు నిర్ధారించబడిందంటే ఇక్కడ మోసం ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. పేద కుటుంబాలు నిలువు దోపిడీ అవుతున్నాయి. రూ. 10వేలు తీసుకెళితే ఇంట్లో నలుగురికి బట్టలు కొనే పరిస్థితి లేదు. ఇక్కడ వస్త్ర వ్యాపారం రిచ్‌గా మారిపోయింది. మధ్యతరగతి, దిగువ తరగతి కుటుంబాలు పండగలకు నూతన వస్త్రాలు కొనడం అనేది ప్రస్తుతం గొప్ప విషయంగా మారిపోయింది. పండుగ సందర్భంగా ఆఫర్ల పేరుతో వినియోగదారులను నిలువునా మోసం చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ విషయంపై దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆగని అభివృద్ధి, సంక్షేమం

(మొదటిపేజీ తరువాయి)





10సంవత్సరాల కాలం పని చేసిన గత పాలకులు గిడ్డంగులపై పూర్తి నిర్లక్ష్యం చేసిందన్నారు. కానీ తమ ప్రభుత్వం గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్‌గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులో తీసుకువస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదవాడి సంతోషాన్ని చుస్తుంటే నా కళ్లు చెమ్మగిల్లుతున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో దివగంత వైఎస్ఆర్ హయంలో 25లక్షల ఇండ్లు నిర్మించారన్నారు. కానీ ప్రత్యేక తెలంగాణలో గత పాలకులు హౌసింగ్ కార్పొరేషన్‌నే రద్దు చేశారని విమర్శించారు. కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా లక్షకోట్లు పెట్టి కమిషన్ల కోసం కట్టించిన కాళేశ్వరం వారి హయంలోనే కూలిపోయిందన్నారు. మన జిల్లాలో ఇప్పటి వరకు 142కోట్లతో 10వేల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతలో ప్రభుత్వ సహాయం జమ చేశామన్నారు. అనంతరం ఆరెంపుల టూ ఖమ్మంవరంగల్ అర్అండ్‌బి రోడ్డు వయా యన్‌డిఆర్ గోదాము వరకు రూ,77లక్షలతో నిర్మించనున్న సిసిరోడ్డు నిర్మాణ పనులకు, రూ.20లక్షలతో నిర్మించనున్న పశు సంవర్ధక ఉప కేంద్రం నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. అలాగే ఆరెంపుల ప్రభుత్వ పాఠశాలలో 13.50లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎండి కొర్ర లక్ష్మి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి, కమిషనర్ సునీల్‌దత్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి.జ్యోతి, హౌజింగ్ పిడి భూక్య శ్రీనివాస్, ఆర్డీఓ నర్సింహారావు, తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంఇఓ మూడ్ శ్రీనివాసరావు, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంఛార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరుహరినాథ్‌బాబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, పాలేరునియోజకవర్గ నాయకులు లింగా వెంకటనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, ధరావత్ రామ్మూర్తి నాయక్, బండి జగదీష్, అంబటి సుబ్బారావు, తమ్మినేని నవీన్, మండల అధ్యక్షుడు కళ్లేం వెంకట్‌రెడ్డి, నాయకులు చింతమల్ల రవి, పల్లెర్ల పాండయ్య, కిషోర్, హరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీకి తప్పని డోలీ మోత..!

ప్రజాపక్షం/పినపాక: మండలంలోని మన్యం గిరిజన గ్రామాల్లో డోలీ మోత తప్పడం లేదు. ప్రసవం అంటేనే పునర్జన్మ అనుకుంటే ఇక్కడ గర్భిణీ స్త్రీలకు కనీస ఆసుపత్రి సదుపాయాలు లేక సుందరయ్య నగర్ కాలనీలో డోలీ కట్టి తీసుకెళుతుండటంతో నరకయాతన పడుతున్నారు. పురిటినొప్పులు వచ్చిన గర్భిణీలకు, అస్వస్థతకు గురైన బాలింతలను, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి నడవలేని పరిస్థితిలో ఉన్న వారిని ఆసుపత్రికి తరలించాలంటే డోలీ కట్టాల్సిందే. ఎన్ని ప్రభుత్వాలు మారినా, పాలకులు ఎవరైనా సరే గిరిజనుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. కనీసం రోడ్డు సౌకర్యం లేక వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా ఆసుపత్రి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. నిండు గర్భిణీని గిరిజనులు కిలోమీటర్ల మేర డోలీలో మెసుకువెళ్లారు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తప్పని సరి పరిస్థితిలో గర్భిణీని డోలీలో మోసుకువెళ్లారు. పినపాక మండలం జానంపేట గ్రామ పంచాయితీ పరిధిలోని జానంపేట గ్రామ పంచాయితీ పరిధిలోని సుందరయ్యనగర్ కాలనీ గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బుధవారం ఉదయం జ్యోతి అనే ఆదివాసి మహిళను పురిటినొప్పులు రావడంతో డోలీ మోతతో మోసుకుని వెళ్లడం సర్వసాధారణంగా మారింది, రహదారంతా బురదమయంగా ఉండటంతో కనీసం 108 కూడా ఈ రహదారి నుండి రాలేని పరిస్థితి నెలకొంది. ఆదివాసి మహిళ నొప్పులు కూడా అధికారులు, ప్రజాప్రతినిధులు కనిపించకపోవడంతో ఆదివాసి గ్రామాలకు కనీస రోడ్డు సౌకర్యాలు లేక గర్భిణీలు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గర్భిణీని తరలించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ కష్టాలను గుర్తించి రోడ్లు, రవాణా సౌకర్యం కల్పించాలని గిరిజనులు వేడుకొంటున్నారు.

# కాలుష్య కోరల్లో కాలనీలు..!

(మొదటిపేజీ తరువాయి)

యూ పివిసి పరిశ్రమను నెలకొల్పేందుకు అనుమతులు తెచ్చుకున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ కాలనీలోని ఇళ్లను ఆనుకుని నిర్మించే ఆ పరిశ్రమ ద్వారా వాయి, ధ్వని కాలుష్యం ఏర్పడే అవకాశం ఉందని అక్కడి ప్రజలు అంటున్నారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమలు ఇళ్లకు కొద్దిపాటి దూరంలో ఉన్నాయని, ఇప్పుడు నిర్మించ తలపెట్టిన ఫ్యాక్టరీ ఇళ్లను ఆనుకుని ఉంటుందని, ఇది ప్రమాదం కర ఘంటికలు మోగించే అవకాశం లేకపోలేదని అక్కడి ప్రజల వాదన.

### మూసుకుపోతున్న దారి...

ఇళ్లను ఆనుకుని పరిశ్రమను నిర్మించటం ద్వారా ఇప్పటికే సుమారు 60 సం.ల నుండి ఉన్న కాలిదారి మూసుకుపోయే ప్రమాదం ఏర్పడింది. దశాబ్దాల కాలంగా విద్యార్థులు, కూలీలు, పలు రకాల భక్తులు చాలా మంది ప్రజలు ఆ దారిగుండా రాకపోకలు సాగిస్తున్నాయి. కాలనీలో కనకదుర్గ అమ్మవారి గుడి, రెండు చర్చీలు, ఒక మసీదు నిర్మాణమై ఉండగా, ఆయా దేవాలయాలకు చాలా మంది భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పుడు ఆ దారి మూసుకుపోవడం ద్వారా విద్యార్థులతో పాటు భక్తులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. మరో ప్రక్క ఆ రోడ్డు మూసుకుపోతే కాలనీలకు చెందిన నాలుగు వీధుల ప్రజలకు కేవలం ఒక్కవైపే దారి ఉండనుంది. ఏదైనా విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు, అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఫైరింజన్,అంబులెన్స్ వచ్చిపోవడానికి ఇబ్బంది ఏర్పడనుంది. మరో ప్రక్క భారీ అగ్నిప్రమాదం సంభవించినా, భూకపం జోన్‌గా ఉన్న భద్రాచలం ప్రాంతంలో భూ కంపం వచ్చినా ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రజలు పరుగులు తీసేందుకు కూడా పెద్ద ఇబ్బది ఎదురయ్యే ప్రమాదం ఉంది. దీనిపై కాలనీ ప్రజలుఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ఐటిడిఏ పిఓ రాహుల్, గ్రామపంచాయితీ ఇఓ శ్రీనివాసరావు, , తహశిల్దార్ వెంకటేశ్వర్లు, లకు సైతం వినతి పత్రాలు అందజేశారు. అయినప్పటికీ సమస్యకు పరిష్కారం దొరికే పరిస్థితి లేక పోగా, ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. తాము పరిశ్రమ ఏర్పాటుకు వ్యతిరేకంగా కాదని, ప్రజలను కాలుష్య సమస్య నుండి గట్టెక్కించి, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుకునేందుకు దారి ఉండేలా ఉన్నతాధికారులు కలుగజేసుకుని సహకరించాలని, ఇరు వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు





ప్రజాపక్షం/వైరా: తెలంగాణానికి తలమానికంగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు పది అడుగుల భారీ బతుకమ్మను అత్యంత భక్తిశ్రద్ధలతో రకరకాల పూలను పేర్చి బతుకమ్మ పైన గౌరీదేవిని ఉంచి పూజలు నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్స్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్ గౌరీదేవికి పూలను అలంకరించి నైవేద్యం సమర్పించి సంబరాలను ప్రారంభించారు. అనంతరం చప్పట్లతో కోలాటాలతో, కోలాహలంగా బతుకమ్మను కొలిచి తెలంగాణ పల్లె పాట, జానపద గేయాలతో బతుకమ్మను వైరా చెరువుకు సాగనంపారు. విద్యార్థినిలు నిర్వహించిన కోలాట నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు , డైరెక్టర్స్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్ మాట్లాడుతూ పిల్లలు పూలతో తయారు చేసుకొచ్చిన బతుకమ్మలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. అలా తయారు చేసే బతుకమ్మలు, పిల్లలు, వివిధ రకాల పూలను సేకరించడం ఓపికగా పేర్చడం అనేది నిజంగా ఆ గౌరమ్మ ఇచ్చిన అతి పెద్ద దీవెనగా మాట్లాడారు. ఆడపిల్లలకు పూలకు విడదీయరాని బంధం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుర్రా సుమన్, ప్రిన్సిపాల్స్ షాజీమ్యాథ్యూ, భువనప్రసాద్, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన డిఎంఅండ్‌హెచ్‌వో





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలో పలు ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ బి. కళావతిబాయి సందర్శించారు. బుధవారం ఖమ్మం నగరంలోని యుపిహెచ్‌సి ముస్తఫానగర్ పరిధిలోని తప్పలగూడెం బస్తీ దవాఖానాను డిఎంఅండ్‌హెచ్‌వో ఆకస్మికంగా సందర్శించారు. వైద్య సేవల కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడారు. వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపి రికార్డులు, ల్యాబ్, ఫార్మసీ, ఇతర రిజిస్టర్లను, అందుతున్న సేవలను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ డ్యూటీ సమయంలో పేషంట్‌తో మంచిగా ప్రవర్తించాలని సెల్‌ఫోన్ వాడకం తగ్గించాలన్నారు. వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదని సీజనల్ వ్యాధులు, డెంగ్యూ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పాత మున్సిపాలిటీలోని ఆమ్ (ఏఏఎం) సెంటర్‌ను సందర్శించారు. అక్కడ చేస్తున్న కార్యకలాపాలను సమీక్షించారు. సిబ్బందితో మాట్లాడి ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సీనియర్ సిటిజన్లకు, గర్భిణులకు వసతులు కల్పించాలన్నారు.

**మెడికల్ కళాశాలను సందర్శించిన డిఎంఅండ్‌హెచ్‌వో...**

ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలను డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి. కళావతిబాయి సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన హైపటైటిస్ బి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెడికల్ కళాశాల విద్యార్థులకు, ఆఫీస్ సిబ్బందికి హైపటైటిస్ బి ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. హైపటైటిస్ బి అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే ప్రమాదకరమైన వైరల్ వ్యాధి అని డిఎంఅండ్‌హెచ్‌వో తెలిపారు. రక్తం, శరీర ద్రవాలతో ప్రత్యక్ష సంబంధం కారణంగా హెల్త్ కేర్ వర్కర్స్ ఈ వ్యాధికి ఎక్కువగా గురవుతారన్నారు. ఈ వ్యాధి నుండి రక్షణ పొందడానికి టీకా అత్యంత సురక్షితమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్‌రావు, అదనపు డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి

**-ఓపెన్ జిమ్‌కు శంకుస్థాపన మేయర్**



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. బుధవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 53వ డివిజన్‌లో ఓపెన్ జిమ్, వాకర్స్ ట్రాక్ నిర్మాణ పనులకు మేయర్ పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓపెన్ జిమ్, వాకర్స్ ట్రాక్‌ను ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. వాటి ద్వారా వ్యాయామం, నడక ఆరోగ్యకరమైన జీవనవిధానం ప్రజలకు మరింత చేరువవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పగడాల శ్రీవిద్య, బుర్రి వెంకటకుమార్, డిసిసిబి డైరెక్టర్ పునుకొల్లు రాంబ్రహ్మం, స్ఫూర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వై. శ్రీనివాసరావు, కార్యదర్శి జి. చలపతిరావు, వైస్ ప్రెసిడెంట్ ఇందిర, సహాయ కార్యదర్శి తాళ్లూరి శశికుమార్, గౌరవాధ్యక్షులు ముత్తయ్య, అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్

**-సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని**

**-పాతర్లపాడు నుంచి చింతకాని వరకు సీపీఎం పాదయాత్ర**



ప్రజాపక్షం/చింతకాని : మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాడని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. ఈర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం చింతకాని మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పాతర్లపాడు నుంచి చింతకాని తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా చింతకానిలో జరిగిన సభలో పోతినేని మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ల్లు ఇవ్వాలని, ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర కేవలం ప్రారంభం మాత్రమేనని అర్హులైన వారందరికీ పథకాలు ఇవ్వకపోతే మరిన్ని పోరాటాలు ఉధృతంగా సాగుతాయన్నారు.మధిర నియోజకవర్గంలో భట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేయకుండా కేవలం నియంతృత్వ పోకడలతో వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా తన పద్ధతులను మార్చుకొని అర్హులైన వారందరికీ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలని ఊదరగొట్టిన భట్టి ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.అనంతరం తహసీల్దార్ బాబ్జీప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర రావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సీనియర్ నాయకులు సామినేని రామారావు, మండల కార్యదర్శి రాచబంటి రాము, నాయకులు వత్సవాయి జానకిరాములు, పులి యజ్ఞ నారాయణ, గడ్డం రమణ, కాటబత్తిని వీరబాబు, దేశబోయిన ఉపేందర్, గడ్డం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**సీపీఎం పాదయాత్రకు బారాస సంఘీభావం**

సీపీఎం చేపట్టిన పాదయాత్రకు బారాస చింతకాని మండల కమిటీ మండలకేంద్రంలో సంఘీభావం తెలిపింది. సంఘీభావం తెలిపిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, నాయకులు మంకెన రమేష్, పొనుగోటి రత్నాకర్, చాట్ల సురేష్ , భగవాన్, షబ్బీర్ ఖాన్ పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లిలో వైద్య శిబిరం



ప్రజాపక్షం/ బోనకల్ : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో డెంగ్యూ కేసులతో పాటు ఇతర జ్వరాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో బుధవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు పలువురిని పరీక్షించారు. అవసరమైన వారికి డెంగ్యూ, మలేరియా రక్త పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు వి. స్రవంతి, వి. కావ్య, కె. రవళి, ఎంపిహెచ్‌ఇవో దానయ్య, ఎల్. శోభారాణి, ఏఎన్‌ఎంలు పద్మ, ఫాతిమా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవీ నవరాత్రోత్సవాలు



ప్రజాపక్షం/ రఘునాథపాలెం : దసరా పండుగను పురస్కరించుకుని శరన్నవరాత్రోత్సవాలను మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. గ్రామంలోని రామాలయంలో, కొత్తపేట బొడ్రాయి వద్ద, బిసి కాలనీలో, ఎస్సి కాలనీలో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పూజలు నిర్వహిస్తున్నారు. బొడ్రాయి వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలతో పాటు బతుకమ్మ వేడుకలను కూడా నిర్వహిస్తున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తున్నారు. నవరాత్రోత్సవాల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఇటీవల మృతిచెందిన పలు కుటుంబాలను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బుధవారం పరామర్శించారు. కూసుమంచి మండలం గోపాలరావుపేటకు చెందిన మాజీ డిసిసిబి డైరెక్టర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఇంటూరి శేఖర్ మాతృమూర్తి ఇంటూరి భద్రమ్మ ఇటీవల మృతిచెందారు. ఆమె మృతి పట్ల ఎంపి వద్దిరాజు రవిచంద్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. గుడిమళ్ల గ్రామంలో ఇటీవల మృతిచెందిన బండారు సూరయ్య చిత్ర పటానికి వద్దిరాజు రవిచంద్ర పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు శీలంశెట్టి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం



ప్రజాపక్షం/వైరా: స్థానిక ఠాగూర్ వారి ఎస్ఆర్ క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం దినోత్సవ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విదార్యర్థులు చదువుతో పాటు సేవా దృక్పథం, శాస్త్రీయ దృక్పథం అలవరచుకొని నవ సమాజ నిర్మాణం కోసం తమవంతు కృషి చేయాలని, తమదైన శైలిలో విలక్షణమైన పద్ధతిలో సమాజాభివృద్ధికి శ్రేయస్సుకు తోడ్పడాలని, మహనీయుల స్ఫూర్తితో ముందుకు సగాలని మీరు చదివే చదువును పరోక్షంగా సమాజ సేవలో ప్రతిక్షేపించాలని పేర్కొన్నారు. జాతీయ సేవా పథక చిహ్నంలో నీ రంగులను గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, పాటలు మొదలైన అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లింగారావు, మజీద్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 19లోపు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సాయం కొరకు నవంబర్ 19లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సి అభివృద్ధి శాఖాధికారిణి జి. జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సి విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు యుఎస్ఏ కెనడ, జర్మనీ, ఫ్రాన్స్, యుకె, సింగపూర్, జపాన్, సౌత్‌కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ మొదలగు దేశాల్లో ఉన్నత చదువులు చదివేందుకు వెళ్లేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. అభ్యర్థి పిజి చదివేందుకు గ్రాడ్యుయేషన్‌లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షికాదాయం ఐదు లక్షల లోపు ఉండాలని, టోఫెల్, ఐఎల్ట్స్, జిఆర్ఈ, జిమ్యాట్, పిటిఈలలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్‌పోర్టు కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని, వయస్సు 35 సంవత్సరాలకు మించి ఉండరాదని తెలిపారు. ఆసక్తి గల ఖమ్మం జిల్లాలోని ఎస్సి అభ్యర్థులు https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా నవంబర్ 19లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# బతుకమ్మకు బుట్టలు సిద్ధం



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరులోని ఏకలవ్య కాలనీ వద్ద బతుకమ్మకు బుట్టలు సిద్ధం చేసి అమ్మకానికి ఉంచారు. ఆధ్యాత్మికంగా ఆ బుట్టల ద్వారా పువ్వులను అల్లి వాటిని వేదికగా ఉంచి పూజిస్తారు. ఇదే అదునుగా ఏకలవ్య కాలనీ వారు బుట్టలను తయారు చేసి సిద్ధం చేశారు. ఈ సమయంలో వారు రూ. 2000 నుంచి 5000 వరకు ధరను పెంచేశారు. అయినా అవసరం కాబట్టి ఎంత ధర అయినా కొనుగోలు చేసుకుని భక్తులు వెళ్తున్నారు. ఇక్కడకు ఇతర మండలాల నుంచి వచ్చి కొనుగోలు చేసుకుని వెళ్తున్నట్లు వారు పేర్కొంటున్నారు. వాటితోపాటు కోలాటం కర్రలను కూడా తయారుచేసి అమ్మేందుకు సిద్ధం చేశారు.

## పలు గ్రామాల్లో పర్యటించిన మెచ్చా




**ప్రజాపక్షం/దమ్మపేట:** అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దురదపాడు(గ్రామం) లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు శాలువాతో సత్కరించారు. అనంతరం అదే గ్రామంలో తాటి శ్రీను కుమార్తె ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి నివాసానికి వెళ్లి పాప ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. తరువాత గండుగులపల్లిలో కోటగిరి శ్రీను అమ్మ లాలమ్మ అనారోగ్యంతో బాధపడుతుండడంతో వారిని పరామర్శించారు. అనంతరం ఐలప్రోలు సురేష్ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో వారి వెంట తుమ్మల లక్ష్మణ్ రావు, మండల యువజన అధ్యక్షుడు మండవ సత్య, రమేష్, మాస బహుళ సాయి, ఏడుకొండలు, నాగరాజు, మీడియం సురేష్, గంట వెంకటేశ్వరరావు,లంక హనుమంతు, రామకృష్ణ, శివ, వినోద్, తాటి శ్రీను, నరసింహ, సున్నం శివ,కట్టం రాజు,నాగలక్ష్మి , చలమమ్మ, వెంకటమ్మ, విజయలక్ష్మి , ముత్తమ్మ,హేమలత, కరాజేశ్వరి, బాబురాజు, రవి, మల్లేశ్వరరావు, ఈశ్వర్, సోయం రాములమ్మ, కవిత, అనూష, సునీత,వెంకమ్మ, మల్లేష్, మంగమ్మ, ఉమ తదితరులు ఉన్నారు.

## న్యూవిజన్‌లో బతుకమ్మ సంబురాలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ తెలిపారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. అకాడమిక్ డైరెక్టర్ స్ఫూర్తి, ఉపాధ్యాయునీలు విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ వెయ్యి ఏండ్ల నాటిదని బతుకమ్మ పండుగ తెలంగాణ యొక్క సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ప్రకృతిని, పుడమితల్లిని వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరీ దేవికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ జరుపుకునే పండుగన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌ను సందర్శించిన ఖమ్మం విద్యార్థులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఢిల్లీలోని పార్లమెంట్ భవనాన్ని ఖమ్మం నగరంలోని అభినవ్ స్కూల్ విద్యార్థులు బుధవారం సందర్శించారు. ఇటీవల పాఠశాల యజమాన్యం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డికి విద్యార్థులు పార్లమెంట్ సందర్శనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేయడంతో స్పందించిన ఎంపి ఢిల్లీలోని ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యార్థుల సందర్శనకు ఏర్పాట్లు చేయించారు. విహార యాత్రలో భాగంగా విద్యార్థులు ఢిల్లీలోని పార్లమెంట్ భవనాన్ని సందర్శించారు. ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి సందర్శనకు ఏర్పాట్లు చేయడంతో పాటు స్వయంగా విద్యార్థులతో కలిసి పార్లమెంట్‌ను సందర్శించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని దేశ అత్యున్నత చట్టసభను సందర్శించడం ద్వారా ప్రజాస్వామ్యం గొప్పతనం, దాని పరిరక్షణకు కట్టుబడాలనే ఆకాంక్ష బాల్యం నుంచే బలపడుతుందన్నారు. పార్లమెంట్ విశేషాలతో పాటు విద్యార్థులను ప్రోత్సహించిన ఎంపి రఘురాంరెడ్డికి అభినవ్ స్కూల్ కరస్పాండెంట్ రమణ, ప్రిన్సిపాల్ పారుపల్లి అరుణ, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడా ప్రాంగణమా.. డంపింగ్ యార్డా..!?




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి గ్రామంలో ఉన్న క్రీడా ప్రాంగణం డంపింగ్ యార్డ్ గా మారి అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రాంగణం మధిర టు కల్లూరు రహదారి వెంట ఉండడంతో దాని వెంట రైతు వేదిక ఉండగా మీటింగ్‌లకు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం లేకపోగా ఆపై రాకపోకలు చేసే సమయంలో దుర్వాసన కంపు కొడుతుందని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. నిర్వహణలో నిర్లక్ష్యం నిధులు లేకపోవడం ఆపై ప్రత్యేక శ్రద్ధ లేకపోవడంతో క్రీడా ప్రాంగణం డంపింగ్ యార్డ్ గా మారిందని చర్చించుకుంటున్నారు. అదేవిధంగా మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో పశువులకు ఆవాసంగా మేతగా ఉండి ఉపయోగంలేని విధంగా ఉందని తెలుపుతున్నారు. మరి కొన్ని గ్రామాలలో నీరు నిలువబడి దుర్వాసన కంపు, దోమలు పెరుగుదలకు కారణమవుతున్నాయి. దీని పట్ల ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ లేకపోవడం వల్ల నిర్లక్ష్యంగా వదిలేసినట్లు ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ప్రాచీన కాలం నుండి ఆయుర్వేదానికి ప్రాముఖ్యత

### -వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డిఎంఅండ్‌హెచ్‌వో



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఆయుర్వేద వైద్యానికి ప్రాచీన కాలం నుండి ఎంతో ప్రాముఖ్యత ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి తెలిపారు. ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి పుట్టినరోజు సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం నయాబజార్ పాఠశాల నందు మెగా ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరాన్ని డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కళావతిబాయి, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రమీలదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ ఆయుర్వేదం అనేది భారత ఉపఖండంలో చారిత్రక మూలలను కలిగి ఉన్న ప్రత్యామ్నాయ వైద్య విధానమన్నారు. ఆయుర్వేద వైద్యం ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించడానికి సహకరిస్తుందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది సాంప్రదాయ వైద్య వ్యవస్థల పై ఆధారపడుతున్నారన్నారు. ఆయుర్వేద వైద్యంలో ఎటువంటి దుష్ప్రరిమణాలు ఉండవన్నారు. ఈ ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట రామారావు, డిపిఎం బి.బాబు నాయక్, డాక్టర్ కె. పద్మావతి, డాక్టర్ పి.దశరథ్, ఆయుర్వేద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంకర వేశారు.. తారు మరిచారు..?

### విశ్వకర్మల కాలనీ కి ఏంటి ఈ కర్మ



**ప్రజాపక్షం/దమ్మపేట:** మండల కేంద్ర పరిధిలోని కోర్ట్ భవనం కార్పెంటర్ కాలనీ మార్గమధ్యలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా మిగిలింది. గత ఏడాది మార్చి నెలలో కంకర వేసి తారు పోయకుండానే వదిలేశారు. దీనితో రాళ్ళు గాలిలో తేలుతూ రహదారి ప్రమాదకరంగా మారింది. బీటీ మరిచారు. గత ప్రభుత్వ హయంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు హడావిడిగా స్థానిక కోర్ట్ భవనం నుంచి కార్పెంటర్ కాలనీ బిటి పనులు ప్రారంభిస్తూ కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం ఎన్నికలు జరగగా బిఆర్ఎస్ పార్టీతో పాటు మాజీ ఎమ్మెల్యే ఓటమిపాలు కావడంతో రహదారి పనులు నూతన ప్రభుత్వం ఏర్పడిన 4నెలల వరకు నిలిచిపోయాయి. ఈక్రమంలో గత ఏడాది మార్చిలో బిటి రోడ్డు పనులు ప్రారంభించడంతో స్థానికులు సంతోషపడ్డారు. అయితే వారి సంతోషం మూడునాళ్ల ముచ్చటగా మారింది. తమ కాలనీ కి రోడ్ నిర్మాణం పనులు జరగటం చూసి కాలనీ వాసులు ఆనందం ఆవిరిచేస్తూ సదరు కాంట్రాక్టర్ రోడ్ నిర్మాణ పనులు బిల్లులు మంజూరు చేయ లేదనే కారణంతో అసంపూర్ణంగా రోడ్ మీద కంకరు పరచి వదిలేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు అ వేసిన కంకరు రోడ్డు కాస్త పూర్తిగా ధ్వంసమై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోతున్నాయి. పైగా కేవలం కంకరు పోసి వదిలేయడంతో రహదారి వెంబడి నివాసలోనికి దుమ్ముదులి చేరుతుందని అలానే వాహనాల రాకపోకలతో దుమ్ము చెలరేగి తినే ఆహారంలో నీరు లో చేరి కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు వారు తమ పొలాల్లో కి వ్యవసాయానికి వెళ్దాం అన్న , పంటలు తరలించడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు ఎన్నో నెలలుగా కంకర రోడ్డుపై తేలుతూ ప్రజలు ప్రమాదకరంగా ప్రయాణాలు కొనసాగిస్తున్న అధికారులు స్పందించడం లేదని రాజకీయ కారణాలతోనే రహదారి పనులు ఆగిపోయాయని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీ రాజకీయ వైరంతో సామాన్యులపై ప్రభావం చూపటం పట్ల నాయకులారా ఏంటి మాకు ఈ కర్మ అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి బీటీ రోడ్డును పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలు

### -ముంపు ప్రాంత ప్రజలకు స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు
### -అర్హులైన జర్నలిస్టులకు తన కోటాలో ఇందిరమ్మ ఇళ్లు
### - ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తెలంగాణ ప్రజా ప్రభుత్వంలే అర్హులకే ఇందిరమ్మ ఇల్లు, సంక్షేమ పథకాలు కేటాయించడం జరుగుతుందని పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ నమూన ఇంటిని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు గడ్డపార, పార, తట్టలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉపాధి పథకం కూలీలకు గడ్డపార, పార, తట్టలను అందించాల్సి ఉందని కానీ అందించలేదని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే కూలీలకు అందించామని తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులకు ఇంకా అందని వారు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు విషయంలో ఎంపీడీవో జములారెడ్డి దృష్టికి తీసుకురావాలని, అర్హులైన వారిని గుర్తించి వారికి తప్పని సరిగా ఇందిరమ్మ ఇల్లు అందించాలని ఆదేశించారు. అలాగే భూ భారతి విషయంలో రైతులకు అవసరమైన పనులను త్వరితగతిన చేపట్టాలని తహసీల్దార్ కేఆర్‌కె ప్రసాద్‌ను ఆదేశించారు. ఇప్పటికే ప్రజా ప్రభుత్వంలో ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్ అందించామని గుర్తు చేశారు. మండలంలో ఇంకా అర్హులైన సంక్షేమ పథకాలు అందని వారు నేరుగా తనను కలవాలని దళారుల మాటలు నమ్మొద్దని వారికి డబ్బులు ఇవ్వద్దని మరోసారి పేర్కొన్నారు. మంలంలోని ముంపు ప్రాంత ప్రజలకు మండలంలోని మెట్ట ప్రాంత స్థలాలను గుర్తించి వారికి స్థలాలు కేటాయించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఆ స్థలాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. మండలంలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వారికి స్థలంతో పాటు స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు తన కోటాలో నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులలో అర్హులైన వారిని గుర్తించాలని ఎంపీడీవోని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజలు తమ సమస్యలపై వినతులు అందజేశారు. కాగా ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కేఆర్‌కే ప్రసాద్, ఎంపీడీవో జములారెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ శంకర్, ఎంఈవో యెదు సింహారాజు, ఏపీఎం హేమంతిని, ఏపీవో విజయలక్ష్మీ, ఎంపీవో బాలయ్య, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, ఏఈ ఇరిగేషన్ సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధవ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, డిసిసి మైనార్టీ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భవజన సతీష్ కుమార్, పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, వివిధ శాఖల అధికారులు, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు బాదం రమేష్‌రెడ్డి, చల్లా వెంకటనారాయణ, ఇంగువ రమేష్, గుద్దేటి ప్రవీణ్ కుమార్, కాటం వెంకట్రామిరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, సారెడ్డి అశోక్‌రెడ్డి, దాసరి సాంబ, బూర్గంపాడు టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, యువజన నాయకులు భజన ప్రసాద్ కుమార్, తిరుపతి చంటి, గుజ్జు క్రాంతిరెడ్డి, చిర్రా ప్రభాకర్, చిర్రా నాని, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మునుగడకై ప్రజలు ఆందోళనలకు సిద్ధం కావాలి

### -ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి
### -రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల, ప్రజాసంఘాల, సామాజిక కార్యకర్తల నిర్ణయం




**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మునుగడకై ప్రజలు ఆందోళనలకు సిద్ధం కావాలని సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు, ఎంఆర్‌పిఎస్, సామాజిక కార్యకర్తలు నిర్ణయించారు. బుధవారం స్థానిక స్నేహ గార్డెన్స్ లో ఐఎఫ్‌టియు ఏరియా అధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వారు హాజరై తమ అమూల్యమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరో ఐదు లేదా ఆరు సంవత్సరాలకు మించి మణుగూరులో సింగరేణి బొగ్గు గనులు ఉండవని, ఉన్న గనులు కూడా త్వరలోనే మూతపడతాయని మణుగూరు ఏరియా మనుగడ ప్రశ్నార్థకంగా మారనున్నదని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం (ఐఆర్ఎస్) తాజా ప్రకటన మణుగూరు ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురిచేసిందన్నారు. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్‌డి నాసర్ పాషా మాట్లాడుతూ 1974లో ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా పీకే 1 భూగర్భ గని ప్రారంభం అనంతరం పీకే 2, పీకే 3, ఓసి 1, ఓసి 2,ఓసి 3, సెంటినరీ ఓసి, ఓ సి4, కొండాపురం భూగర్భ గని మణుగూరు ఓసి సింగరేణి సంస్థతోపాటు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు, అశ్వాపురం భారజల కర్మాకారం, బిటిపిఎస్ లాంటి పరిశ్రమల స్థాపన పట్టణ అభివృద్ధిలో సింగరేణి భాగస్వామ్యం నిరుద్యోగ యువతకు ఉపాధి అభివృద్ధి పరంపర తో పాటు మణుగూరు పురోగమనాన్ని ప్రస్తుత తిరోగమనాన్ని మసక బారనున్న మణుగూరు పూర్వ వైభవం పై మణుగూరు మనుగడ ప్రశ్నార్థకం కానున నేపథ్యంలో అనేకమంది ఉపాధి కోల్పోనున్నారని ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా చేస్తున్న ప్రయత్నాలను మంత్రులకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు అందజేసిన వినతి పత్రాలపై తమ కృషిని ఆయన సభకు వివరించారు. మణుగూరు పరిస్థితి పై సిపిఐ పార్టీ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్ మాట్లాడుతూ సింగరేణి కొరకు మణుగూరు ప్రాంతంలో నిర్వాసితుల, రైతుల ప్రజల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. బొగ్గు గనుల కోసం త్యాగం చేసిన నిర్వాసితులు, రైతులు వర్తక వాణిజ్య వ్యాపారులు చేతివృత్తుల వారు ప్రజలు కొత్త గనులు ప్రారంభం కాకపోవటం తో పాటు ప్రస్తుత ప్రచారంపై తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని దీంతో మణుగూరులో భూముల, గృహాల ధరలు పడిపోయాయని ఎక్కడ చూసినా షాపులకు గృహాలకు టూ లెట్ బోర్డులు దర్శనమిస్తున్నాయని కోల్ ట్రాన్స్‌పోర్ట్ తో సహా అన్ని రంగాలపై ఈ ప్రభావం పడుతోందని ప్రస్తుత పరిస్థితిపై సిపిఐ పార్టీగా తమ అభిప్రాయాలను సమావేశం ఆయన వెలిబుచ్చారు. అందరి అభిప్రాయాలు అనంతరం సింగరేణి సిఎండి ఎన్ బలరాం ప్రకటనపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, ప్రజలకు భరోసా ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే మణుగూరు మనుగోడ కోసం ప్రత్యేకించి కొత్త గనులు సింగరేణికి కేటాయించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని దీనికై కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు సామాజికవేత్తలతో పాత్రికేయుల సహకారంతో మణుగూరు మనుగడ కొరకు ఐక్య ఆందోళనలు నిర్వహించాలని ప్రజలను కూడా కదిలించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎదారి రమేష్, ఎండి సర్వర్, మంగి వీరయ్య, జీవి రంజిత్, యువజన సంఘం నాయకులు పాయం శ్రీనివాస్, కే ప్రసాద్, సీతారాములు, సామాజిక కార్యకర్త పులిపాటి పాపారావు, బీసీ సంఘం మండల కోశాధికారి పొదిలి వీరబాబు, టియు ఐ ఏరియా నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, పివైఎల్ ఏరియా నాయకులు సాధన పల్లి రవి, ఓబి వర్కర్స్ యూనియన్ పెనుగొండ నాగార్జున, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) మండల నాయకులు కొమ్ము హుస్సేన్, ఉసికెల కొండయ్య, డి నరసయ్య, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) జిల్లా అధ్యక్షురాలు పెదగొని ఆదిలక్ష్మి , మణుగూరు మండల నాయకురాలు రాపర్తి లక్ష్మి , స్థానిక రెస్టారెంట్స్ అసోసియేషన్ నాయకులు మౌనిక వెంకటరెడ్డి, తెలంగాణ మోటార్ మెకానికల్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షుడు కుంకుళ్ళ బోసు, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి దుర్గం ప్రణయ్ కుమార్, నాయకులు జంపాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ పట్ల నిర్లక్ష్యం..!

### హెల్మెట్ లేకనే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు హరి





(ఫైల్)

**ప్రజాపక్షం/వైరా:** ద్విచక్ర వాహనదారులు వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలి. హెల్మెట్ అనేది ద్విచక్ర వాహనం ప్రయాణానికి ఎంతో అవసరం. హెల్మెట్ పట్ల నిర్లక్ష్యంగా ఉంటే అది మనకే నష్టం జరుగుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదాల్లో ఎక్కువ ద్విచక్ర వాహన ప్రమాదాలు కనిపిస్తూ ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో మూల రోడ్డులు వద్ద రోడ్లపై ఏర్పడ్డ గుంటల వద్ద అదుపుతప్పి పడిపోవడం జరుగుతూ ఉంది. అదేవిధంగా ఎదురెదురుగా వాహనాలు ఢీకొనడం ఇటీవల కాలంలో పరిపాటిగా మారుతున్నాయి. రోడ్లపై అతివేగంగా ద్విచక్ర వాహనాల డ్రైవింగ్ కూడా ప్రాణాల మీదకు తీసుకొస్తుంది. ఇలాంటి సమయంలో మన తలకు హెల్మెట్ ధరిస్తే మన ప్రాణాలను కాపాడటానికి అది ఎంతగానో ఉపయోగపడుతుంది. చిన్న నిర్లక్ష్యం హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం వలన జరిగే ప్రమాదాల్లో కొన్ని జీవితాలు సైతం ముగిసిపోయే ప్రమాదం ఉంది. ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ మహిళలు కాని, మగవారు కాని, ఎవరైనా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. అలా ధరించడం ఆ కుటుంబానికి ప్రమాదం జరిగినప్పుడు వెలుగును నింపాలి. స్నేహితులు మధ్య పోటీలు, అతివేగం ఫ్యాషన్‌గా, మద్యం మత్తులో పరిమితికి మించిన వేగం కంటే అతివేగంగా ద్విచక్ర వాహనాలపై దూసుకెళుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రమాదం జరిగితే ఏదో ఒక మూల్యం చెల్లించుకోక తప్పదు. లక్ష రూపాయలు పెట్టి ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. రూ.1000లు పెట్టి కొనడానికి వెనకాడుతున్నారు. కొంతమంది హెల్మెట్ కొన్ని కూడా ధరించడం లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రక్కన పెడుతున్నారు. ఎక్కువ శాతం ప్రమాదాల్లో హెల్మెట్ ధరించని వారే గాయాలపాలై మృతి చెందుతున్నారు అని వైద్యులు తెలుపుతున్నారు. హెల్మెట్ వాడాలని పోలీస్‌శాఖ పెద్ద ఎత్తున అవగాహనలు కూడా కల్పిస్తూ ఉంది. ముఖ్యంగా యువతకు అతివేగం వద్దు హెల్మెట్ ముద్దు అనే నినాదంతో పోలీస్ శాఖ జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తుంది.

### ద్విచక్ర వాహనదారుల తీరు మారడం లేదు: సిఐ సాగర్



ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారిలో మార్పు రావడం లేదు. వారి తీరు మారడం లేదు అని వైరా సిఐ సాగర్ తెలిపారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణపై హెల్మెట్ వాడకం, సీట్ బెల్ట్ ధరించడంపై అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నాం. అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యంగా బైక్ నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి. అలా ధరిస్తే ప్రమాదాల బారిన పడినప్పుడు ప్రాణాలు పోకుండా గాయాలతో బయటపడతారని తెలిపారు. హెల్మెట్ లేకపోతే మరణించే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికే పోలీస్‌శాఖ హెల్మెట్ వాడకంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తుందని సిఐ సాగర్ తెలిపారు.

### అవగాహన కల్పిస్తున్నాం: ఎస్సై రామారావు



ప్రమాదాల నివారణకు జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు సర్కిల్ పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు నిత్యం పెద్ద ఎత్తున పోలీసులు అన్ని చోట్ల ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని వైరా ఎస్సై పుప్పాల రామారావు అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధిస్తున్నాం. కుటుంబ సభ్యుల కోసమైనా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఆయన అన్నారు.

## పీహెచ్‌సిను సందర్శిచిన అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ



**ప్రజాపక్షం/మణుగూరు:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మణుగూరు లో జరుగుచున్న స్వస్తి నారి శక్తి వంతమైన కుటుంబం కార్యక్రమం లో భాగంగా బుధవారం జనరల్ ఫిజీషియన్ భాగంలో 130 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. షుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని తనిఖీ చేసి ఐఎల్ఆర్ ఫార్మసీ, ల్యాబ్ లో రికార్డులను పరిశీలించి, వాక్సిన్ యొక్క సేఫ్టీ, మందుల వివరాలు, రక్త పరీక్షల రిపోర్ట్‌లను పరిశీంచారు. వారికి తగు సూచనలు చేస్తూ అన్ని కార్యక్రమాలు ఆన్లైన్ చేయాలనీ సూచించారు. అన్ని కార్యక్రమాల మీద సమీక్ష నిర్వహించి సంతృప్తిని వెల్లిబుచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సైదులు, డిప్యూటీడిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చైతన్య, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ సాయి మోహన్, డాక్టర్ నిశాంత్ రావు, డాక్టర్ సునీల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్ వర్క్ పరిశీలన

**ప్రజాపక్షం/మణుగూరు:** అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సౌరబ్ శర్మ ఐఏఎస్ బుధవారం అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాలలో వివిధ పాఠశాల లలో జరుగుతున్న సివిల్ వర్క్ ను పరిశీలించారు. సందర్శన లో భాగంగా నూతన భవిత నిర్మాణాలు, దివ్యాంగుల నూతన మరుగుదొడ్లు నిర్మాణం, భవిత కేంద్రాల మరమ్మత్తులు, కేజీబీవీ లలో మరమ్మత్తులు, పీఎంఎస్‌హెచ్‌ఆర్ఐ లలో లేబోరేటరీల నిర్మాణం వంటి పనులను పరిశీలించారు. పనులు నాణ్యంగా ఉండాలని, ఎస్టిమేషన్ కు, డిజైన్ కు అనుగుణంగా నిర్మాణాలు ఉండాలని ఇంజనీర్లకు సూచించారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, డిఈ నాగేశ్వర చారి, ఏఈ సత్య శ్రీనివాస్, మండల విద్యాధికారులు, వీరాస్వామి, నాగయ్య, ఐఈఆర్‌పి లు జాన్సీ, నాగశ్రీ, అంబికా పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ డే



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ప్రభుత్వ జూనియర్ కళాశాల ములకలపల్లిలో బుధవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే ను నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత శ్రమదానం, క్లీన్ అండ్ గ్రీన్, స్వచ్ఛత, పరిశుభ్రతను చేయించారు. అదే విధంగా ఎన్ఎస్ఎస్ డే సందర్భంగా ముగ్గుల పోటీలను, పోస్టల్ పెయిటింగ్, వ్యాసరచన వంటి పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీలలో విజేతలకు కళాశాల ప్రధానాచార్యులు ఎస్ కల్పనా చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి ఎస్కే అత్‌హర్ అలీ, అధ్యాపకులు రాజేశ్వరి, చంద్రశేఖర్, కుమారస్వామి, సుధాకర్, రాణి, సుచరిత, రామకృష్ణ, చంద్రమౌళి, సతీష్, ప్రమీల, జీవీవీ చారి, అనిత, రజిని, సుప్రియ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిలిస్తే కాదు.. తెలిస్తే రావాలి

### -నా దీక్ష బీసీ బిడ్డల భవిష్యత్తు కోసం మాత్రమే..
### -జాతీయ బీసీ సంక్షేమ సంఘం
### ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పిలిస్తే రావటం కాదని తెలిస్తేనే బీసీ బిడ్డలంతా భారీగా తరలి రావాలని కోరారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్. బీసీల కోసం సెప్టెంబర్ 26న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ చేయబోతున్న ఆమరణ నిరాహార దీక్ష సన్నాహక సమావేశం బుధవారం పట్టణంలోని వేంసూరు రోడ్ లో గల రాణీ ఫంక్షన్ హాల్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ హజరై మాట్లాడుతూ నేను చేస్తున్న ఈ దీక్ష నా కోసం కాదని, బీసీ బిడ్డల భవిష్యత్తు కోసమని, పిలిస్తేనే వస్తాం, మాకు కబురు పంపలేదు అనుకోవద్దని అవకాశం ఉన్నంత వరకు అందరికీ సమాచారం ఇస్తున్నామని ఒకవేళ ఎవరికైనా సమాచారం అందకపోయినా విషయం తెలిసిన వెంటనే కదిలి రావాలని పిలిస్తే కాదు, తెలిస్తే రావాలని అన్నారు. ఇప్పుడు కాకపోతే ఇక ముందు, ముందు ఇలాంటి అవకాశం ఇట్లాంటి పోరాటం చేసే సందర్భం రాకపోవచ్చు అని ఈ ఉద్యమానికి ఖమ్మం జిల్లా వేదిక కావాలని ఈ దీక్షకు మీ మద్దతు కావాలని భవిష్యత్ తరాల బీసీ బిడ్డల బానిసత్వం సంఖ్యల విముక్తి కోసం ఖమ్మం కేంద్రంగా జరిగే దీక్ష రాష్ట్రంలో అగ్ని జ్వాలై రగలబోతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఒక్కొక్కరై, వందలై, వేలాదిగా బీసీ దండై కదిలాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి కమల పాషా, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు గ్రాండ్ మౌలాలి, మాజీ ఎంపీటీసీ వినుకొండ కృష్ణ, మాజీ కౌన్సిలర్ నాగుల మీరా, కంటే అప్పారావు, రైతు సంఘం అధ్యక్షులు వీరివాడ నాగభూషణం, ప్రజాపక్షం డివిజన్ రిపోర్టర్, టియూడబ్ల్యూజే (ఐజేయూ) ప్రింట్ మీడియా డివిజన్ అధ్యక్షుడు నిమ్మగడ్డ శ్రీకాంత్, టోపి శ్రీనివాస్, దుస్సా వెంకటేశ్వర్లు, మానుకోట ప్రసాద్, నాని నాయుడు, సురేష్, వెంకటేశ్వర్లు, ధర్మ తేజ, సాయిలు, మల్లెల శ్రీనివాసరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కార్పోరేషన్‌లో బతుకమ్మ సంబురాలు






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్‌లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఖమ్మం కార్పోరేషన్ మెప్మా ఆధ్వర్యంలో నాల్గవ రోజు బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. మహిళా ఉద్యోగులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి కార్పోరేషన్ కార్యాలయం వద్ద బతుకమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా సందడి చేశారు. తొలుత గౌరమ్మకు పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ చుట్టూ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రకృతిలో లభించే పూలను పూజించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ అద్దంపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పోరేటర్లు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తుప్పు పడుతున్న పంచాయతీ ట్రాక్టర్

**-ప్రజాధనం వృథా**
**-పట్టించుకోని పాలకులు**



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో నిధుల కొరతతో గత కొన్ని నెలలుగా పంచాయతీలో విధు లకు ఉపయోగించకపోవడం వలన తుప్పు పడుతున్నట్లు గ్రామపంచాయతీ ప్రజలు చర్చించుకుంటున్నారు. గత కొన్ని నెలలుగా ట్యాంక్ పక్కన ఉంచి డీజిల్ కు డబ్బులకు లేకపోవడం తో పాటు విధులకు ఉపయోగించుకోకపోవడం అటు ఇటు కదలక తుప్పు పడుతున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామంలో చెత్త పారిశుద్ధ్యం కొరకు ఉపయోగించుకునే ట్రాక్టర్ తుప్పు పడుతుంది. దీనివలన దానిని ఉపయోగించుకునే విధంగా ఉపయోగం లో లేకపోవడంతో తుప్పు పడుతున్నట్లు తెలియ వచ్చింది. లక్షలాది రూపాయల పెట్టి పారిశుద్ధ్యం పంచాయతీ లో ఉపయోగమై గత ప్రభుత్వం కొనుగోలు చేసి ఉపయోగించుకుంటుంది కానీ ఈ సంవత్సరం నేటికీ దానిని ఉపయోగించుకోకపోవడం వలన తుప్పు పడుతున్నట్టు ఆ గ్రామంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ పైగా ఆ ట్యాంకు ఎప్పుడు నీరు కారుతూ ఉండటంతో ఆ నీటిలోనే ఉంచుతున్నట్లు నిధులు ఉన్నా లేకపోయినా పంచాయతీ ట్రాక్టర్‌ను ఏదో విధంగా ఉపయోగించుకొని వినియోగంలోకి తీసుకొని రావాలని గ్రామ ప్రజలు పంచాయితీ కార్యదర్శును కోరుతున్నారు. గ్రామంలో అదే ట్రాక్టర్ గత సంవత్సరం నుంచి కదలక తుప్పు పట్టి పనికిరాకుండా పోతుందని వారు వివరించారు. దీనివల్ల ప్రజా ధనం ప్రజలకు ఉపయోగ లేకుండా పోతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా గ్రామంలోని నిధులు కొరతతో మంచినీటి బోర్ల మరమ్మత్తులకు నోచుకోక గత పది రోజులుగా మంచినీటికి ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. గ్రామ సమస్యల గురించి పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామస్తులు తెలుపుతున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామ కార్యదర్శి కి మొరపెట్టుకుంటున్నారు.

# రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణకు ఉద్యమిద్దాం



**ప్రజాపక్షం/పెనుబల్లిః** రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణకు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని, అక్టోబర్ 2 నుండి 8 వరకు కెవిపిఎస్ 28 వసంతాల వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జెండవిష్కరణలు జరపాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో కెవిపిఎస్ సీనియర్ నాయకులు తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన కెవిపిఎస్ మండల మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మనోహర్ హాజరై మాట్లాడుతూ దేశంలో పాలిస్తున్న మతోన్మాద శక్తులు తమ మనువాద సిద్ధాంతాలను ప్రజలపైన బలవంతంగా రుద్దడమే కాకుండా బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్నే రద్దుచేసి మనుస్మృతినీ తీసుకురావాలని కుట్రలు చేస్తున్నారని, దానిలో భాగంగానే బీజేపీ పాలిత రాష్ట్రాలలో రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కి దళితులపైన, మహిళలపైన హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నారని వారు విమర్శించారు. సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్. విఠల్‌రావు మాట్లాడుతూ ఎన్నికల్లో హామీలిచ్చి గెలిచి రెండేళ్లు గడుస్తున్న ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. సంఘం మండల నూతన కమిటీ 13 మందితో ఎన్నికనూతన మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మామిడి మారేశ్వరరావు, చిల్లిముంత సీతారాములు, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి వెంకటేశ్వరావు, సింగిశాల నాగప్రసాద్, సహాయ కార్యదర్శిగా గద్దం శ్రీను, గౌరవ సలహాదారులుగా తాండ్ర రాజేశ్వరరావు, తడికమళ్ళ చిరంజీవిలతో పాటు మరో ఆరుగురు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గాయం తిరుపతిరావు, రైతు సంఘం నాయకులు కృష్ణయ్య, కెవిపిఎస్ నాయకులు కొలికపోగు సుందర్ రావు, మరకాల వెంకటేశ్వరరావు, సింగిశాల సుజాత, నాగులు, ఇక్కిరాల ముత్తయ్య, వాడపల్లి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# పత్తి సాగుపై రైతులకు అవగాహన




**ప్రజాపక్షం/వైరాః** కృషి విజ్ఞాన కేంద్రం వైరా నందు దగ్గర సాళ్ల పద్ధతిలో పత్తిసాగుపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, డాక్టర్ కె.రుక్మిణి దేవి, వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్‌కుమార్, శ్రీకృష్ణ తేజ ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కెవికె వైరా డాక్టర్ టి.సుచరితదేవి, డాక్టర్ టి.పావని, కీటక శాస్త్రవేత్త, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త ఫణిశ్రీ దగ్గర సాల్ల పద్ధతిలో పత్తి సాగు చేసే రైతు సోదరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, మధిర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.రుక్మిణిదేవి మాట్లాడుతూ పత్తిలో సూక్ష్మ పోషక లోపం అధిక వర్షాల సమయంలో పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పత్తి తర్వాత అపరాలు సాగుపై వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం పత్తిని ఆశిస్తున్న వివిధ పీడలు వాటి నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. అలాగే ప్రోగ్రాం కోఆర్డినేటర్ కెవికె వైరా డాక్టర్ టి.సుచరిత దేవి మాట్లాడుతూ సాధారణ పద్ధతిలో పత్తి సాగుకి , దగ్గర సాల్ల పద్ధతిలో పత్తికి మధ్య తేడాలు వాటి మధ్య దూరం వేసుకోవాల్సిన విత్తనాలు ఎంపిక గురించి వివరించడం జరిగింది. అలాగే ఫణిశ్రీ మాట్లాడుతూ పత్తి సాగులో వాడాల్సిన యాంత్రిక పరికరాలు గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా డాక్టర్ పావని మాట్లాడుతూ పత్తిలో పాటించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి పెరమొన్ ట్రాప్స్ పెట్టుకోవడం వాటి యొక్క లాభాలు, గులాబి రంగు పురుగు నివారణ గురించి వివరించడం జరిగింది.

# నాల్గవ తరగతి ఉద్యోగుల బతుకమ్మ సంబురాలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ వద్ద గల సంఘం కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాసరావు, టిజీవో జిల్లా కార్యదర్శి ఎం. వేలాద్రి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులుజి. బిక్కు, కార్యదర్శి కె. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు అందంగా బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ప్రకృతిలో పూలను పూజించే పండుగ బతుకమ్మ అని అతిథులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్‌జీవోస్ నాయకులు వెంకన్న, రమేష్, సొసైటీ అధ్యక్షులు కోడి లింగయ్య, మహిళా ప్రతినిధులు పి. అంజమ్మ, గిరిజాకుమారి, సీత, ఝాన్సీ, మాధవి, జయినాబి, వనజ, అరుణ, విజయకుమారి, కె. లక్ష్మి , ప్రమీల రాణి, రాధ, ఇందిర, స్వరూప, రజని, నగర అధ్యక్షులు ఎస్. కనకరావు, కార్యదర్శి రాంబాబు, కోశాధికారి జాని, ప్రచార కార్యదర్శి చావా నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాణి విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు



**ప్రజాపక్షం/వైరాః** వైరాలోని వాణి వివేకానంద విద్యాలయం ప్రాంగణం బతుకమ్మ శోభతో కళకళలాడింది. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం, విద్యార్థులతో కలిసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈస ందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో స్కూలు ఆవరణ అందంగా అలంకరించారు. తంగేడు, బంతి, గునుగు, మందార వంటి రకరకాల పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చారు. సంప్రదాయ దుస్తులు ధరించిన బాలికలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఊరేగింపుగా బతుకమ్మలతో వైరా చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, డైరెక్టర్ వాణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,త ల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సుందరంగా వైరా డివైడర్స్



**ప్రజాపక్షం/వైరాః** వైరా మున్సిపాలిటీలో డివైడర్‌ను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. డిసెంబర్‌లో వేసిన చెట్ల మొక్కల మధ్య ఏర్పడిన పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు డివైడర్ ప్రక్కన ఉన్న మట్టిని సైతం తొలగిస్తున్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డివైడర్ వరకు రంగుల ఏర్పాట్లను మున్సిపాల్ కమీషనర్ గురులింగం, శానిటేషన్ అధికారి వీరన్నతో కలిసి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ గురులింగం మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని, జిల్లా అధికారులు ఆదేశాల మేరకు సూచనలతో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సహకారంతో మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌టిసి బస్టాండ్‌లను శుభ్రంగా ఉంచండి



**ప్రజాపక్షం/వైరాః** వైరా ఆర్‌టిసి బస్టాండ్ నందు స్వచ్ఛ సేవా కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఆర్‌టిసి స్టేషన్ మేనేజర్ కోట నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్‌టిసి బస్టాండ్‌లో వ్యర్థ పదార్థాలను ప్రయాణీకులు ఎక్కడబడితే అక్కడ వేయకుండా బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చెత్తకుండీల్లో వేయాలనే ఆయన సూచించారు. మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటున్నామో ఆర్‌టిసి బస్టాండ్‌ను కూడా అదేవిధంగా శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ఈ స్వచ్ఛ సేవా కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# వాహనదారులు అన్ని ధృవపత్రాలు కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/వైరాః** ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన అన్ని ధృవపత్రాలు కలిగి ఉండాలని వైరా మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్ అన్నారు. బుధవారం వైరాలో మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ వరప్రసాద్ వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధృవపత్రాలు లేని వాహనాలపై ఆయన కేసు నమోదు చేశారు. అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వారి వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ ఆర్‌సి పొల్యూషన్ తప్పనిసరిగా కలిగి ఉండాలని ముఖ్యంగా ఆటోల్లో, ట్రాలీల్లో లౌడ్ స్పీకర్లు ఉపయోగించవద్దని అన్నారు.అ తివేగంగా డ్రైవ్ చేయడం ఎంతో ప్రమాదకరమని వాహనాలను తోలేటప్పుడు ప్రతి వాహన డ్రైవర్ జగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మోటార్ వెహికిల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక వెసులుబాటు లేకపోయినా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

**- మంత్రి పొంగులేటి**





**ప్రజాపక్షం/అశ్వారావుపేట :** గత ప్రభుత్వం పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా వెనుకబడి పోయిందని, ఆర్థిక వెసులుబాటుప్రస్తుతం లేకున్నప్పటికీ రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని కొనసాగించడమే కాకుండా, ఆర్థికంగా అభివృద్ధిలోనికి తీసుకెళుతున్నట్లు రెవెన్యుశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎంఎల్‌ఏ జారే ఆదిన్నారాయాణ అధ్యక్షతన బుధవారం పేటలోని శ్రీశ్రీ కల్యాణ మండపంలో ఆత్మక మిటీ ప్రమాణ స్వీకారోత్సవాన్నికి ముఖ్యాతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ ప్రతీపేదవానికి ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని, అదేవిధంగా బిల్లుల చెల్లింపుల్లో కూడా జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత బిఆర్‌ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిచడంలోనూ, రాష్ట్ర అభివృద్దిని ముందుకు తీకుకెళ్లడంలో విఫలమైందన్నారు.ఇప్పుడు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే రేవంత్ సర్కార్‌లో 11 లక్షల కొత్త రేషన్ కార్డులతో పాటు 7 రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేశామన్నారు. ఆత్మకమిటీలను మరింత అభివృద్ధి పథం వైపు నడిపిస్తామన్నారు. ఆత్మకమిటీచైర్మన్‌గా సుంకవల్లి వీరభద్రరావుతో పాటు 24 మంది డైరెక్టర్లుతో మంత్రి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు , పలువురు అధికారులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరవధిక సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం




**ప్రజాపక్షం/ఇల్లెందు:** గత 13రోజులుగా సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న కాంట్రాక్టు రోజువారీ కార్మికులకు భద్రాచలం మాజీ ఎం.పీ, ఆదివాసీ రాష్ట్రీయ అధికార్ మంచ్ ఆల్ ఇండియా నేత మిడియం బాబూరావు సంఘీభావం తెలిపి ప్రదర్శనలో పాల్గొన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ డైలీవైజ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్లతో పట్టణంలోని పాతబస్టాండ్ నుంచి జగదాంబసెంటర్ వరకు బుధవారం ప్రదర్శన నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బతకమ్మలు ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఏటీడబ్ల్యూఓ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలలో, పోస్ట్ మెట్రిక్ వసతిగృహాల్లో పనిచేస్తున్న రోజువారీ కార్మికులు గత 13రోజులుగా నిరవధిక సమ్మెలో భాగంగా మెయిన్‌రోడ్ పాఠశాల ఎదుట సమ్మె శిబిరం ప్రారంభించారు. ఈ మేరకు సభలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర, జిల్లా నేతలు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఐకాస నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం వసతిగృహాల రోజువారీ కార్మికులకు ఇస్తున్న రూ.26,700లు వేతనాన్ని రూ.11,700లకు కుదించారని, ఇది పాతపద్ధతిలోనే కొనసాగాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలని, టైమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రూ.15,600లు వేతనం ఇవ్వాలని, 10నెలలుగా బకాయిలున్న వేతనాలను తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో సమ్మెలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకాస నాయకులు కారం పుల్లయ్య, దుగ్గి కృష్ణ, వజ్జ సురేశ్, కొడెం బోస్, అబ్దుల్ నభీ,తాళ్లూరి కృష్ణ, భద్రయ్య, ముత్తయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారి సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు నిరంతరం విద్యార్థుల యొక్క అభివృద్ధి కోసం శ్రమిస్తూ వారి అభివృద్ధి బాటలో తోడ్పాటు ఇస్తున్నారు. ప్రతి రోజు ఏదో ఒక పాఠశాలను సందర్శించి అక్కడున్న విద్యార్థులతో మాట్లాడి సమాజంలో విద్యార్థులు ఏ విధంగా ఉండాలి, పై చదువులు చదవాలంటే విద్యార్థి ఏ విధంగా కష్టపడాలి సమాజం పట్ల విద్యార్థులు ఏ విధంగా బాధ్యత కలిగి ఉండాలని, పెద్దవారిని ఏ విధంగా గౌరవించాలని విద్యార్థులకు సూచనలను చేస్తున్నారు. సింగరేణి మండలంలో 2023లో బదిలీపై వచ్చిన మండల విద్యాశాఖ అధికారి 2023 నుండి నేటి వరకు పదో తరగతిలో ఉత్తీర్ణతలో మండలంలో అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంలో ఆయన పాత్ర కీలకం. ఎందుకంటే విద్యార్థులకు పరీక్షలు జరిగే సమయంలో ప్రతి ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థితో క్షుణ్ణంగా మాట్లాడి, పరీక్షలు ఏ విధంగా రాయాలి అనే విషయాలను వివరణాత్మకంగా వివరించి, పరీక్షలు వాసే సమయంలో ఎటువంటి భయానికి గురికాకుండా వారికి సైకాలజీ క్లాసులు నిర్వహించి, ప్రతి విద్యార్థి కూడా పై తరగతులు చదివేందుకు అన్ని విధాలుగా సహకరించే వారు. కొంత మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉంటే విద్యార్థులకు ఆర్థిక సాయం చేసిన ఘటన ఆయనకే సొంతం. ఆయన ఏ మండలంలో పని చేసిన ఆ మండలాన్ని జిల్లాలో మొదటి స్థాయిలో నిలబడంలో ముందంజలో ఉంటారు. అదే విధంగా ఏన్కూర్ మండలంలో ఏన్కూర్ మండల విద్యాశాఖ అధికారిగా ఐదు సంవత్సరాలు పని చేసిన సమయంలో కూడా ఏన్కూర్ మండలాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపిన వ్యక్తిగా మంచి గుర్తింపు ఆయన పొందారు. ఎన్నో ప్రశంస పత్రాలు అందుకున్న ఘనత సైతం ఆయనకే సొంతం. ప్రభుత్వ విషయంలో ఏ పని అప్పగించిన దానిని తూచా తప్పకుండా పాటిస్తూ ఆ పనిని పూర్తి చేయడంలో కూడా ఆయన నిబద్ధతకు నిదర్శనం. ప్రస్తుత కాలంలో మూడు గ్రామ పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్‌గా ఉంటూ ఆ గ్రామ పంచాయితీలని కూడా అభివృద్ధి పథంలో నడుపుతున్నారు. మొన్న స్పెషల్ ఆఫీసర్‌గా ఇందిరమ్మ ఇల్లు వెరిఫికేషన్‌లో కూడా నిజమైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేశారు. సెప్టెంబర్ 5వ తారీఖున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ మండల విద్యాశాఖాధికారిగా జయరాజు ప్రశంస పత్రం అందుకున్నారు. అవార్డులు రివార్డులు అన్ని కూడా ఆయనకే సొంతంగా పలువురు తెలుపుతూ, అభినందనలు తెలుపుతున్నారు.

## అనుక్షణం కార్మికులపక్షాన నిలిచేది ఎఐటియుసి




**ప్రజాపక్షం/ఇల్లెందు:** అనుక్షణం కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల పక్షాన నిలబడే సంఘం ఎఐటీయూసీ అని ఎఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సారయ్య పేర్కొన్నారు. కోయగూడెం ఉపరితలగనికి చెందిన పదిమంది సింగరేణి కార్మికులు, 22మంది ఒప్పంద కార్మికులు అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ కొంగర వెంకటేశ్వర్లు, కేటీసీ ఫిట్ సెక్రటరీ బాణోత్ బాలాజీ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ నుంచి ఎఐటీయూసీలోకి చేరినట్లు తెలిపారు. వాస్తవ సింగరేణి లాభాలను ప్రకటించకుండా కార్మికులకు వచ్చిన లాభంలో 34%వాటా ప్రకటించడం అన్యాయమన్నారు. సింగరేణిలో రాజకీయ నాయకుల ప్రమేయం పెరుగుతోందని, సింగరేణి సొమ్మును కార్మికుల కోసం ఖర్చుపెట్టకుండా ప్రభుత్వం వాడుకుంటోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు దాసరి రాజారాం, నాయకులు కొరిమి సుందర్ తదితరులు పాల్గొన్నారు..

## సింధు వైద్యానికి ఎన్‌ఆర్‌ఐ అభిషేక్ ఆర్థికసాయం



**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండలం ధర్మతండాకు చెందిన జర్పుల సింధు వైద్యానికి ఎన్‌ఆర్‌ఐ అభిషేక్ రూ 50వేల ఆర్థిక సహాయం అందించారు. బుధవారం ధర్మతండాకు చెందిన సేవాలాల్ సేవ రాష్ట్ర కార్యదర్శి జర్పుల లాలూ ప్రసాద్, అభిషేక్‌తో మాట్లాడి ధర్మతండాకు చేరుకుని, సింధును పరామర్శించారు. తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. సింధు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని కోరారు. ఆపదలో ఉన్న వాళ్ళకు మా సహాయం ఎప్పటికి ఉంటుందని భరోసా ఇచ్చిన అభిషేక్, మిత్ర బృందంకు ధర్మతండా గ్రామస్తులు, సింధు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో లాలు ప్రసాద్, వెంకట్, నారాయణ, భద్రు, తార చంద్, సునీల్, పుల్‌సింగ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృశ్యంపై కేసు నమోదు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల పరిధిలోని వేపలగడ్డ గ్రామం ముల్కాపల్లి మండలానికి చెందిన కొంగల స్వప్న రాణి వయసు 34 కులం ఎస్సీ వృత్తి కూలీ ఈనెల 15వ తేదీ ఉదయం ఏడున్నర గంటలకు తన ఇంటి నుండి ములకలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వస్తానని, ఇంట్లోంచి బయలు తేరి తిరిగి ఇంటికి రాలేదని, ఆమె గెరించి బుధవారం వరకు ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త కొంగల సుధాకర్ పిటిషన్‌పై మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో బుధవారం మున్సిపాలిటి వారి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు బుధవారం నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను సిద్ధం చేసి, బతకమ్మ సంబురాలను ఏర్పాటు చేశారు. ఈ సంబరాల్లో సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు ముఖ్య అతిధులుగా హజరై, విద్యార్థులతో కలిసి బతకమ్మ ఆడుతూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ బతకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకనీ పూలతో, పాటలతో జరుపుకునే ఈ పండుగ సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరసింహ, సిడిపిఓ మెహరున్నిస్సా బేగం, సూపర్వైజర్లు సుజాత, రజిని, రమాదేవి, గంగాజలం తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** బూర్గంపాడు మండల కేంద్రంలో ఆదివాసీ రాష్ట్ర నాయకులు, కార్యచరణ కమిటీ ఛైర్మన్ చుంచు రామకృష్ణకు ఆదివాసీ నాయకులు బుధవారం ఘన స్వాగతం పలికారు. ఛలో భద్రాచలం ధర్మయుద్ధంలో భాగంగా బూర్గంపాడు మండలంలో జన చైతన్య జోడా యాత్ర సందర్భంగా ఆదివాసి రాష్ట్ర నాయకులు, కార్యచరణ కమిటీ ఛైర్మన్ చుంచు రామకృష్ణ విచ్చేశారు. సారపాక నుండి గుట్ట లక్ష్మీ పురం గ్రామంలో తాటి వారి వంశస్తుల ఆరాధ దైవం పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆదివాసీ సంఘం మండల అధ్యక్షులు తాటి సత్యనారాయణ, కన్వీనర్ గనిబోయిన చిపిరయ్య, మాజీ జెడ్‌పిటిసి బట్టా విజయ్ గాంధీ, సున్నం భీమరాజు, బొర్రా భద్రయ్య, పొడియం నరేంద్ర, కుర్సం వెంకన్న, గోవింద్, మెండి భాస్కర్, దనసరి శ్రీను, నాగేశ్వరరావు, ముర్రం రాంబాబు, పాయం రాజు, కణితి దేవ, కాకా శ్రీను, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోషయ్య ఆశయసాధనకై పోరాడాలి




**ప్రజాపక్షం/ఇల్లెందు:** భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) జాతీయ ప్రధాన కార్యదర్శి ముఖ్తార్ పాష ఆశయాలను సాధించేందుకు పోరాడాలని జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షుడు రావూరి ఉపేందర్‌రావు అధ్యక్షతన బుధవారం ముఖ్తార్ పాష 5వ వర్ధంతిని పురష్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన ఉన్నత చదువులను మధ్యలోని వదిలి కార్మికోద్యమానికి అంకితమై జీవితాంతం నిస్వార్ధంగా కార్మికుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ట్రైబల్ ఫోరం జిల్లా కన్వినర్ మోకాళ్ల రమేశ్, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, ఏరియా కమిటీ కార్యదర్శులు కొండపల్లి శ్రీనివాస్, డి.మోహన్ రావు, నాయకులు పి.వీరన్న, డి.నూనేశ్వరరావు, బి.లాలు, ఆర్.అంజయ్య పాల్గొన్నారు.